# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 283 | వరంగల్ | శనివారం, 15 ఆగస్టు 2026 | పేజీలు : 02



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





# హల్ద్వానీ ఘటనపై కాంగ్రెస్ ఆగ్రహం

## వివక్షకు వ్యతిరేకంగా జనగామలో భారీ మార్చ్, సత్యాగ్రహం

**పాలకుర్తి వాణి, జనగామ :** హల్ద్వానీ ఘటనకు నిరసనగా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కి సంఘీభావంగా జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మార్చ్, సత్యాగ్రహ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఘటనను తీవ్రంగా ఖండించారు. మహాత్మా గాంధీ విగ్రహం నుంచి డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు మార్చ్ నిర్వహించి, అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో సత్యాగ్రహం చేపట్టారు.ఈ సందర్భంగా ధన్వంతి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, "హల్ద్వానీలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పాల్గొన్న ర్యాలీ ప్రాంగణాన్ని గంగా జలంతో 'శుద్ధీకరణ' చేయడం అత్యంత దురదృష్టకరమైన, వివక్షపూరితమైన చర్య. ఇది కేవలం ఒక వ్యక్తిని అవమానించడం మాత్రమే కాదు,భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వం, సోదరభావం, సామాజిక న్యాయం, మానవ గౌరవాన్ని అవమానించడమే" అని అన్నారు."కులం, మతం, ప్రాంతం పేరుతో ఎవరినీ వివక్షకు గురిచేసే విధానాన్ని కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదు. అంటరానితనం, అసమానతలకు వ్యతిరేకంగా మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుంది" అని స్పష్టం చేశారు.వివక్ష, అంటరానితనం, అసమానతలకు వ్యతిరేకంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ తన ఐక్యతను, పోరాట స్ఫూర్తిని చాటిందని ధన్వంతి లక్ష్మీనారాయణ తెలిపారు. కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమల్ల సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ రాజమౌళి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి వంగాల కళ్యాణి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, DCC ఉపాధ్యక్షులు ఉడత రవి, జనగామ పట్టణ అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు, OBC సెల్ జిల్లా అధ్యక్షులు లోక్కుంట్ల ప్రవీణ్, SC సెల్ జిల్లా అధ్యక్షులు వేముల మల్లేష్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మాజీద్ అప్సర్, RTA సభ్యులు అభి గౌడ్, నర్మెట మండల అధ్యక్షుడు రావుల బిక్షపతి, వంగాల మల్లారెడ్డి, జమాల్ షరీఫ్, జాఫర్ షరీఫ్, సారభు మధు, అర్జుల సుధాకర్, దామర నాగరాజు, చింతకింది మల్లేష్, జాయ మల్లేష్, కర్రె రాజశేఖర్, తారిఖ్, మున్ని బేగం,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇస్మాయిల్, అజారుద్దీన్, అలీమొద్దీన్, మేకల సమ్మయ్య, బృంగి భాస్కర్,భూక్య జయరాం ధరావత్ రాజు, మచ్చ సందీప్, బిర్ల సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు మచ్చ ప్రవీణ్, బోరెల్లి సిద్ధులు, చింతకింది నరేష్, నోముల సోమయ్య, ఆజం తదితరులు పాల్గొన్నారు.



# క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఫ్రీవిల్ స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ కొడిశాల బాబు అన్నారు. పాలకుర్తి మండలంలోని చెన్నూరు జడ్పీఎస్ఎస్ పాఠశాలలో 150 మంది విద్యార్థులకు శుక్రవారం దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సేవా భావాన్ని కలిగి ఉండాలని అన్నారు. మంచిగా చదువుకొని పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, పీడీ అశోక్, సంస్థ వ్యవస్థాపకుడు కొడిశాల వినయ్, మహేందర్, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమంలో 'ఎస్ఎస్ఏ'

# ట్రస్ట్ ముందుండాలి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలకు గాదెపాక SSA సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ గాదెపాక సంపత్ కుమార్ , వైస్ చైర్మన్ గాదెపాక అనూష 10,వేల విలువగల టై ,బెల్ట్ పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులకు మౌలిక వసతులు అందించడంలో ట్రస్ట్ ముందుంటుందని, 150 మంది విద్యార్థులకు టీ షర్ట్ ,ప్యాంట్ అందజేస్తామని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలకు టై, బెల్ట్ అందించిన గాదెపాక SSA ట్రస్ట్ మరింత అభివృద్ధి చెంది అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి , AAPC చైర్ పర్సన్ దేశబోయిన శ్రీలత ,పాస్టర్ మోజెస్ , ట్రస్ట్ సభ్యులు గాయాల సాలయ్య ,గాయాల పరమేష్ పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు

## పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు...

**పాలకుర్తి వాణి, జనగామ :** పాలకుర్తి మండలం శాతపురం గ్రామంలోని ఊర చెరువు కింద విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా వేలాడుతూ ఒకదానిపై ఒకటి అల్లుకొని రైతుల మోటార్లు కాలిపోతున్నాయని పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ట్రాన్స్ఫారం కాలిపోయినప్పటికీ విద్యుత్ అధికారులు లూజ్ పోల్స్ వేసి చర్యలు చేపట్టకపోవడం వారి పనితనానికి నిదర్శనం అన్నారు.ఇప్పటికైనా లూజు వైర్ల దగ్గర పోల్స్ ఏర్పాటు చేసి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా చూడాలని రైతులు కోరారు.

# పరామర్శ...



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం దర్దపల్లి గ్రామానికి చెందిన గిద్దల ఎల్లయ్య తండ్రి గిద్దల చిన్న కొమురయ్య అనారోగ్య రీత్యా గత ఐదు రోజుల క్రితం మరణించడంతో విషయం తెలుసుకొని వారి ఇంటికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బైరు భార్గవ్ వెళ్లి పరామర్శించా రు. కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు.





Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341